
www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన సదస్సు

3 లో..

యాదాద్రి భువనగిరి | ఆదివారం 21, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 210 | పేజీలు: 08 | వెల: 5/



## నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఘనంగా సత్కరించిన రాష్ట్ర బిజెపి అధినాయకత్వం

రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి

3 లో..

## నాంపల్లి కోర్టుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి


హైదరాబాద్, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు వెళ్లారు. గతంలో ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విషయమై ముఖ్యమంత్రి శనివారం నాంపల్లిలోని మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. ఓయూలో నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ సభ నిర్వహణపై 2016లో రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో పాటు వివిధ కారణాలతో తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో సైతం అప్పట్లో



మిగతా 2లో..

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం...

- పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో
- వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపుపై తీపి కబురు
- టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



ఖమ్మం, (వార్త వేదిక సూర్య): జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా

మిగతా 2లో..



# ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా శాసనసభలో చట్టం

### తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ పుట్టింది డిసెంబర్ నెలలోనే

### ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నెల కూడా డిసెంబర్ నెలనే

### ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): క్రిస్టియన్ సోదరులకు తెలంగాణ ప్రభుత్వం తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు. మానవ సేవయే మాధవ సేవగా భావించి.. ప్రేమను పంచాలి, శాంతిని పెంచాలి అని ఏసుక్రీస్తు చాటారు. ద్వేషించే వారిని సైతం ప్రేమించాలని మానవాళికి ఏసుక్రీస్తు సందేశం ఇచ్చారు. ఏసుక్రీస్తు జన్మించిన డిసెంబర్ నెల మిరాకిల్ మంత్. డిసెంబర్ నెల క్రీస్తు ఆరాధకులకు మాత్రమే కాదు.. తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక మిరాకిల్ మంత్.

కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ పుట్టింది డిసెంబర్ నెలలోనే. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నెల కూడా డిసెంబర్ నెలనే. ప్రభువు బోధనల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఎవరు ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా, దుష్ప్రచారం చేసినా రాష్ట్రంలో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించి

మిగతా 2లో..



## తెలంగాణలోనూ కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం...

- విశాఖలో కేంద్ర మంత్రి బండి సంజయ్

విశాఖపట్నం, (వార్త వేదిక సూర్య): వాజ్ పేయి కల 'కాంగ్రెస్ ముక్త్ భారత్'ను నెరవేరుస్తున్న నేత మోదీ... అవినీతి కాంగ్రెస్ విషవృక్షాన్ని సముద్రంలో విసిరేసిన ఏపీకి హ్యాట్సాఫ్.. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీకి కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఇక్కడ శనివారం జరిగిన అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో

మిగతా 2లో..



## నిజాంల నాటి చెరువుకు 'హైడ్రా' రక్షణ!

- ఆక్రమణల తొలగింపు
- బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు ప్రారంభానికి సన్నాహాలు
- అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): పాతబస్తీలో నిజాంల నాటి చారిత్రక చెరువుకు హైడ్రా అండగా నిలిచింది.

మిగతా 2లో..

# పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ప్రాణం

- పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలండర్ తప్పని సరి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ నిర్వహిస్తోంది
- రిజర్వేషన్‌లు సంఖ్యలకే కాదు.. వాస్తవిక ఫలితాలు ఇచ్చేలా చూడాలి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్లు, కమిషన్ సభ్యులు, నిపుణులు, అధికారులరెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు సరైన స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, దానికి కట్టుబడి వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల్లో జాప్యం వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని, అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత కమిషన్లపై ఉందన్నారు. వార్షిక క్యాలెండర్ అమలు చేయడం ద్వారా వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని

మిగతా 2లో..

# మళ్లీ జనక్షేత్రంలోకి కేసీఆర్?

- నేడు బీఆర్ఎస్ఎల్పీ, నేతలతో కేసీఆర్ భేటీ
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై సింహగర్జన
- నీటిదోపిడీ, సర్కారు వైఫల్యాలపై గళం విప్పనున్న కేసీఆర్?
- జనవరిలో రెండు భారీ బహిరంగసభలు
- ఆ ఐదుగురు ఫిరాయింపుదారులు భేటీకి వస్తారా?
- భేటీకి వస్తేనే స్పీకర్ ప్రకటనకు విశ్వసనీయత

హైదరాబాద్, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య): ఇప్పటివరకూ ఫాంహౌస్‌కు పరిమితమయి.. ఒకవైపు ఆరోగ్యం కాపాడుకుంటూ, మరోవైపు.. రాష్ట్ర రాజకీయాలు– సొంత పార్టీ అంతర్గత వ్యవహారాలను నిశితంగా పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించనున్నారా? ఆ మేరకు జనవరి నుంచి జనక్షేత్రంలో కార్యాచరణకు దిగనున్నారా? నిలిచిపోయిన ప్రాజెక్టులు, పరాయి రాష్ట్ర నీటిదోపిడీపై సింహగర్జనతో కేసీఆర్ రీ ఎంట్రీ ఉండబోతోందా? ఈ కసరత్తుకు నేటి బీఆర్ఎస్ఎల్పీ, సీనియర్ల భేటీ కేంద్రం కానుందా?.. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్.

గులాబీదళాలు సార్ అని గౌరవంగా పిలుచుకునే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, రెండేళ్ల విరామానంతరం మళ్లీ తెరపైకి రానున్నారు. "రేవంత్ పాలనకు రెండేళ్లయింది. అంటే ఇక హనీమూన్ ముగిసినట్లే.



ప్రజల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసు" అంటూ ఇటీవల కేటీఆర్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో, కేసీఆర్ రీ ఎంట్రీ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ శాసనసభ్యులతోపాటు, సీనియర్ నేతలతో విస్తృత సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో.. అందరి చూపూ కేసీఆర్ వైపే మళ్లింది.

అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం.. దాదాపు 90 శాతం పూర్తయి నిలిచిపోయిన పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపైనే.. కేసీఆర్ ప్రధానంగా గళం విప్పేందుకు సిద్ధమవుతున్నారు. నిజానికి ఈ ప్రాజెక్టుపై కేటీఆర్‌తో పాటు పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలు.. రేవంత్ సర్కారుపై తరచూ వ్యతిరేక గళం వినిపిస్తున్నారు.

" కేసీఆర్ హయాంలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయి. మిగిలిన ఆ పది శాతం పనులను రేవంత్ కావాలనే పడావు పెడుతున్నారు. ఎందుకంటే అది పూర్తయితే కేసీఆర్‌కు పేరొస్తుందన్న దుగ్ధ. అందుకే పాలమూరు ప్రాజెక్టును కాదని, 4 వేల కోట్లతో కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల టెండర్లు పిలిచారు. వాటికి అనుమతులు లేకపోవడంతో ఎన్‌జీటీ స్టే ఇచ్చింది. రెండేళ్లలో రేవంత్ పాలమూరు ప్రాజెక్టుకు పదిపైసలివ్వకుండా ఆయన మామ జైపాల్‌రెడ్డి పేరు పెట్టుకున్నార"ని కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు తరచూ విరుచుకుపడుతున్నారు.

అయితే కేటీఆర్, బీఆర్ఎస్ ఆరోపణలను మంత్రి జూపల్లి కృష్ణారావు ఖండించారు. ఆ ప్రాజెక్టు 90 శాతం పూర్తయినట్లు నిరూపించాలని, నిజమయితే నేను రాజీనామా చేస్తా. లేకపోతే మీరు రాజీనామా చేస్తారా? దీనిపై తాను చర్చకు సిద్ధమేనని సవాల్ చేశారు.

మరోవైపు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్న రేవంత్ సర్కారు వినతిని కేంద్రం తిరస్కరించింది. ప్రాజెక్టు సాంకేతిక, ఆర్థిక మదింపు చేయకుండా జాతీయ ప్రాజెక్టు హోదా ఇవ్వలేమని పార్లమెంటులో స్పష్టం చేసింది.

### ప్రాజెక్టు లక్ష్యం విస్తృతం

నిజానికి హైదరాబాద్‌కు తాగునీరు, పారిశ్రామిక నగరాలకు నీరు, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ

మిగతా 2లో..




## జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి

- ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి
- నెలాఖరులోపు జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలి.
- ప్రతి జిల్లాలో రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్,విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకొని రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలి..
- రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు ,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,డిసెంబర్20 (వార్త వేదిక సూర్య): రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చు..

రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు , ఆర్టీఏ మెంబర్లు ,నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ ,పోలీస్ ,ఆర్టీసీ ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్‌లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ లు, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఎంజేపి సెక్రటరీ సైదులు ,నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు ,వివిధ సంక్షేమ శాఖ అధికారులు ,రవాణా శాఖ అధికారులు , పోలీస్ ,ట్రాఫిక్ , ఆర్ అండ్ బి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని, మాట్లాడారు. తొలుత పార్క్ హెూటల్ సర్కిల్ వద్ద వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. ఏపీ అభివృద్ధిని చూశాక తెలంగాణ ప్రజల్లో ఆలోచన మొదలైంది. బీజేపీవైపు ప్రజలు చూస్తున్నారు.. తెలంగాణలోనూ కాంగ్రెస్ ను నామరూపాల్లేకుండా కూకటివేళ్లతో పెకిలిస్తాం.

### తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్‌ను స్థాపిస్తాం.

చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు. రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరిస్తుంది. వైజాగ్ కు వస్తే బీపీ, షుగర్ ఎగిరిపోతాయ్.. సముద్రమంతా విశాల హృదయం వైజాగ్ వాసుల సొంతం.. ప్రేమకు తీరం, పోరాటానికి పునాది వైజాగ్. అందాలకే కాదు... పోరాటాలకు విశాఖ ప్రసిద్ధి, నేవీకి బలం.. పరిశ్రమలకు ద్వారం..విద్యకు కేంద్రం.. సంస్కృతికి నిలయం.. విశాఖ నగరం! విశాఖ అభివృద్ధి చెందితే దేశమంతా ఫలాలు అందుతాయి. అందుకే నాడు అటల్ జీ, నేడు మోదీ సర్కార్ పెద్ద ఎత్తున నిధులిస్తోంది. విలువలతో రాజకీయాలు చేయవచ్చని చూపించిన మహా నేత వాజ్ పేయి. ఈ దేశం వెలకట్టలేని అమూల్యమైన 'భారత రత్నం' అటల్.

పదవికి గౌరవం తెచ్చిన వ్యక్తి కాదు.. పదవికే గౌరవం నేర్పిన వ్యక్తి వాజ్ పేయి. రాజకీయాల్లో గొప్పతనమంటే ఎన్నిసార్లు గెలిచామన్నది కాదు... ఎంత మంది హృదయాలు గెలిచామన్నదే అని నిరూపించిన మహానేత అటల్ జీ. పేద కుంటుంబంలో కన్నీళ్లతో మొదలైన అటల్ జీ జీవితాన్ని మలుపు తిప్పింది ఆర్ఎస్ఎస్. జీవితాన్ని దేశం కోసం, ధర్మం కోసం అర్పించమని నేర్పిన తపస్సు స్థలం ఆర్ఎస్ఎస్.

డొక్కు స్కూటర్‌పై దేశమంతా తిరిగి భారతీయ జనతా పార్టీని విస్తరించేలా చేసిన ఘనత వాజ్ పేయిదే. ప్రత్యర్థి పార్టీలు సైతం తలవంచి గౌరవించే మహెూన్నతుడు వాజ్ పేయి. దేశం కోసం ప్రత్యర్థులు అందించిన బాధ్యతలను సైతం భుజాన మోసిన గొప్ప నేత వాజ్ పేయి. ఓడినా దేశ ప్రజల హృదయాలను గెలిచిన మహా నేత వాజ్ పేయి. దేశం కోసం దేనికైనా సిద్ధమంటూ ప్రోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధైర్యశాలి వాజ్ పేయి. కార్గిల్ తో అటల్, ఆపరేషన్ సింధూర్ తో మోదీ పాక్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించారు. పండిట్ దీన్ దయాళ్ ఆలోచనలను అమలు చేస్తున్న నేత వాజ్ పేయి. వెలకట్టలేని భారతరత్నం వాజ్ పేయి. వాజ్ పేయి ఆశయాలను అమలు చేస్తున్న నాయకుడు మోదీ. దేశాన్ని ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేర్చని నేత మోదీ. అటల్ మోదీ సుపరిపాలన యాత్ర భేష్.. ప్రతి జిల్లాలో అటల్ జీ విగ్రహాలను ఏర్పాటు చేయడం గ్రేట్. నేను, సత్య ఢిల్లీలో చెప్పులు అరిగేలా తిరిగాం. తెలంగాణలో బీజేపీ అధికారంలోకొస్తే రాష్ట్రమంతటా అటల్ జీ విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ విచ్చేసిన సందర్భంగా బండి సంజయ్ వైజాగ్ భీమిలీ రోడ్డులోని "శ్రీ మొగ దారమ్మ" అమ్మవారి ఆలయాన్ని సందర్శించు కున్నరు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

### త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

### ఇళ్ల స్థలాలపై స్పష్టత

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

### సమిష్టిగా ముందుకు సాగాలి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కేసులు నమోదయ్యాయి.

తనపై నమోదైన ఆ కేసులను కొట్టివేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయించారు. రాజకీయ ఒత్తిళ్లతోనే తనపై అక్రమంగా కేసులు పెట్టారని పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో నడుస్తున్న విచారణకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఈ మూడు కేసులకు సంబంధించి విచారణ పూర్తయినట్టు సమాచారం.

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా శాసనసభలో చట్టం

(మొదటి పేజీ తరువాయి)

పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాం. ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇవాళ రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మంది పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం. పేదలను మా కుటుంబ సభ్యులుగా భావించి వారికి సన్న బియ్యం అందిస్తున్నాం. రుణమాఫీ చేసి సన్న వడ్లకు 500 బోనస్ అందించి వ్యవసాయాన్ని పండగ చేశాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. క్రిస్టియన్ మిషనరీలు విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పేదలకు అందించాయి. ఒక యుద్ధంలా, యజ్ఞంలా అంకితభావంతో ప్రభుత్వంతో పోటీ పడి పేదలకు విద్య, వైద్యాన్ని అందించాయి. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలి. మత ప్రాతిపదికన దాడులు చేయాలని చూసినవారిని, అలాంటి ఘటనలను ప్రభుత్వం అణచివేసింది. ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా శాసన సభలో చట్టం తెస్తాం. ఎవరైనా ఇతర మతాలను కించపరిచేలా మాట్లాడితే శిక్షించేలా చట్టాన్ని సవరిస్తాం. అన్ని మతాలకు సమాన గౌరవాన్ని కల్పిస్తాం. మైనారిటీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదు. అది వారి హక్కు.క్రిస్టియన్,




ముస్లిం స్మశాన వాటికల సమస్యను పరిష్కరిస్తాం. తెలంగాణ రైసింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం..

# పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ప్రాణం

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ నిర్వహిస్తోంది కమిషన్ చైర్మన్ , సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అభినదిస్తున్నాం అన్నారు.

పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని ఆయన అన్నారు. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకు ప్రతి దశ స్పష్టంగా, సందేహాలకు తావులేకుండా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి రియల్‌టైమ్ సమాచారం అందించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడమే కమిషన్ల ప్రధాన లక్ష్యమని చెప్పారు.

ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని, ఇవి అభ్యర్థుల కలలను చిదిమేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీలను అడ్డుకునేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు అమలు చేయాలని, సిబ్బందికి నైతిక విలువలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. తప్పిదాలు చోటుచేసుకుంటే వేగంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలు కేవలం జ్ఞాన పరీక్షలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వం, నైతికత, నిర్ణయ సామర్థ్యాన్ని



అంచనా వేసేలా ఉండాలని సూచించారు. పక్ష పాతానికి తావులేకుండా, న్యాయంగా ఇంటర్వ్యూలు నిర్వహించా లన్నారు. విభిన్న నేపథ్యాల నిపుణులతో ఇంటర్వ్యూ బోర్డులు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల అమలులో కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రిజర్వేషన్లు కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవికంగా ఫలితాలు ఇచ్చేలా చూడాలన్నారు. అర్హులైన అభ్యర్థులు అవకాశాలు పొందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు ఉండాలని సూచించారు. నియామక ప్రక్రియల్లో న్యాయపరమైన వివాదాలు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన నిబంధనలు, ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా లిటిగేషన్‌ను తగ్గించవచ్చని చెప్పారు. కోర్టుల తీర్పుల నుంచి పాఠాలు నేర్చుకొని వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్రతను సద్విని యోగం చేసుకొని సంస్కరణలకు నాయకత్వం వహించాలని సూచించారు.

ఈ సదస్సు చర్చలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవ్వాలని కోరారు. విశ్వాసాన్ని పునర్నిర్మించి, ప్రతిభకు సమానత్వంతో అవకాశం కల్పిస్తూ, పబ్లిక్ సర్వీస్ కమిషన్లను నిజాయితీకి ప్రతీకగా నిలపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు మనం ఎంపిక చేసే అధికారులపై ఆధారపడి ఉందని, కాబట్టి నియామకాలు న్యాయంగా, పారదర్శకంగా జరగాలని ఆయన అన్నారు.

# నిజాంల నాటి చెరువుకు 'హైడ్రా' రక్షణ!

(మొదటి పేజీ తరువాయి)

కబ్జాలను తొలగించి రక్షణగా నిలిచింది. ఆక్రమణలతో ఆనవాళ్లే కోల్పోయిన చెరువుకు కొంగొత్త సొబగులు దిద్దుతోంది. చరిత్రను తవ్వితీసిన మాదిరి చెరువును రూపొందించి చారిత్రక వైభవాన్ని హైడ్రా చాటింది. ఇలా పాతబస్తీకే మణిహారంగా బమ్ -రుక్న్-ఉద్-దౌలా చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది.

జనవరిలో ఈ చెరువును ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కాలగర్భంలో కలిసిపోయిందనుకున్న చరిత్రకు ప్రాణం పోస్తున్నాం.. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఈ సందర్భంగా అక్కడ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులను ఆదేశించారు. చెరువుకు స్థానికులు సులభంగా చేరుకునేలా రహదారులతో పాటు ప్రవేశ ద్వారాలుండాలని సూచించారు.

చెరువు చుట్టూ బండ్‌పై వాకింగ్ ట్రాక్‌లను పరిశీలించారు. చెరువు లోపలి వైపు ఫెన్సింగ్ పనులను పరిశీలించారు. చిన్నారులు ఆడుకునేందుకు ఇరువైపులా ఏర్పాటు చేస్తున్న ప్లే ఏరియాలను పరిశీలించారు. వృద్ధులు సేద దీరే విధంగా అక్కడ గజబోలు నిర్మాణాలు నలువైపులా ఉండేలా చూడాలన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు.

### విహార కేంద్రంగా తీర్చిదిద్దాలి..

కాంక్రీట్ జంగిల్‌గా నగరాలు మారిపోతున్న వేళ.. పాత బస్తీలో నేషనల్ పోలీస్ అకాడమీకి చేరువలో అభివృద్ధి చేస్తున్న బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు విహార కేంద్రంగా తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీర్చిదిద్దాలన్నారు. ఔషధ గుణాలున్న వృక్ష జాతితో పాటు.. మొక్కలను చెరువు చుట్టూ నాటాలని సూచించారు. పచ్చిక బైళ్లతో పార్కులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. బయటకు చెరువు పరిసరాల్లో ఉన్న ఉష్ణోగ్రతల్లో తేడా తెలిసేలా.. పచ్చని వాతావరణం ఉండేలా చూడాలన్నారు.నిజాంల కాలంలో చెరువు నిర్మాణంలో వాడిన రాతిని వినియోగించి కట్టడాన్ని పటిష్ఠం చేయాలన్నారు. ఇన్‌లెట్‌లు, ఔట్‌లెట్‌లు విశాలంగా ఉండేలా చేపట్టిన నిర్మాణాలను చూశారు. రాజేంద్రనగర్, ఆరాంఘర్ ఇలా 10 కిలో మీటర్ల మేర చెరువుకు వర్షం నీరు వచ్చేలా ఇన్‌లెట్లు నిర్మించాలని.. ఈ ప్రాంతంలో వరద కష్టాలకు ఈ చెరువు చెక్‌పెట్టేలా చూడాలని సూచించారు. సీసీటీవీ కెమేరాలను ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేస్తున్నారు.

### చరిత్రను చాటేలా..

1970లో మూడో నిజాం సికందర్ జాహ్ పాలనలో అప్పటి ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్ - ఉద్ - దౌలా ఈ చెరువును నిర్మించారని.. అందుకే బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు పేరు వచ్చిందని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. తాగు నీటి అవసరాలను తర్చేలా 104 ఎకరాల మేర ఈ చెరువు విస్తరించి ఉందని చరిత్ర చెబుతోంది. కాలక్రమంలో చెరువు విస్తీర్ణం తగ్గుతూ హెచ్ ఎం డీ ఏ ఈ చెరువును 17.05 ఎకరాలుగా నిర్ధారించింది. చివరికి 4.12 ఎకరాలుగా మిగిలిపోయింది.

# మళ్లీ జనక్షేత్రంలోకి కేసీఆర్?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలకు సాగు-తాగు తీరు అందించాలన్న లక్ష్యం.. 35 వేల కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును నాటి సీఎం కేసీఆర్ 2015లో శంకుస్థాపన చేశారు.

మైనర్ ఇరిగేషన్‌లో వినియోగించుకోని 45 టీఎంసీలు, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టీఎంసీలను, మొత్తంగా 90 టీఎంసీల నికర జలాలను పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు కేటాయించింది. కాగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండంలోని కరివెన వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించాలని నిర్ణయించారు. కాగా 2013 నాటికి ప్రాజెక్టులో పూర్తయిన భాగాన్ని నాగర్ కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద ప్రార ంభించిన కేసీఆర్ వాటిని జాతికి అంకితం ఇచ్చారు.

కేంద్రం మెలిక-రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

ఇక ప్రాజెక్టు అనుమతి విషయంలో కేంద్రం.. ఏపీ-తెలంగాణ మధ్య పంచాయతీ పెట్టడంతో అది కాస్తా నిలిచిపోయింది. ఏపీ అంగీకరిస్తేనే అనుమతులు ఇస్తామని, లేకపోతే ట్రిబ్యునల్ వాదనలు ముగిసేవరకూ అనుమతి మంజూరు కష్టమేనని, సీడబ్ల్యూసీ తేల్చిచెప్పడంతో ప్రాజెక్టు నిలిచిపోయింది. అయితే ఈ ప్రాజెక్టుపై ఏపీ తొలి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతోపాటు, అనుమతులు లేకుండా ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ ఫిర్యాదు చేస్తూ వస్తోంది.

నిజానికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2024 డిసెంబర్ 19న ఇంప్లిమెంటేషన్ రిపోర్టు పార్లమెంటుకు ఇచ్చింది. ఆ ప్రకారంగా.. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు ఈఏఈ సిఫార్సు చేసింది. అయితే అవి "పర్యావరణ ప్రభావ మదింపు నోటిఫికేషన్ 2006' చట్టానికి విరుద్ధంగా ఉన్నాయి. అందువల్ల అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర పర్యావరణ - అటవీ శాఖ 2023 అక్టోబర్ 27న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. పర్యావరణ అనుమతుల కోసం కావలసిన అదనపు సమాచారాన్ని పరివేశ్ పోర్టల్‌లో సూచించాం. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ దానికి అవసరమైన డాక్యుమెంట్లు రాలేద "ని ఆ నివేదికలో వెల్లడించింది. అంటే తప్పంతా తెలంగాణ ప్రభుత్వానిదే తప్పు, తమది ఎంతమాత్రం కాదని కేంద్ర అటవీ-పర్యావరణ శాఖ స్పష్టం చేసిందన్నమాట.

### పవర్ స్టేషన్లకు కరెంట్ కట్

కాగా ఈ ఏడాది ప్రారంభంలో ప్రాజెక్టులోని అన్ని పంపింగ్ స్టేషన్లకు పవర్ సర్వీసు కనెక్షన్లను విద్యుత్ శాఖ తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దారితీసింది. 500 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లు చెల్లిస్తేనే కరెంటు సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ స్పష్టం చేసింది. నిజానికి ఆ పెండింగ్ బిల్లు క్లియరెన్సు కోసం ఇరిగేషన్ అధికారులు సర్కారుకు మొరపెట్టుకుంటూనే ఉన్నా, ఫలితం లేకుండా పోయింది. దానితో ప్రాజెక్టును పడావు పెట్టేందుకే.. రేవంత్ సర్కారు బిల్లులు ఇవ్వడం లేదంటూ, పాలమూరు బీఆర్ఎస్ నేతలు అప్పట్లో ధ్వజమెత్తారు.

### ఫలించని రేవంత్ వినతి

ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ ప్రాజెక్టుకు అడ్డుగా ఉన్న ఏపీ సర్కారుకు ఒక విజ్ఞప్తి చేశారు. ' రెండు రాష్ట్రాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్న మీ మాటలు నిజమైతే, రోజుకు 3 టీఎంసీలు తరలించే మీ రాయలసీమ ప్రాజెక్టు రద్దు చేసుకుని ఉదారత ప్రదర్శించండి" అని ఏపీ సీఎం చంద్రబాబును, లౌక్యంగా ఇరికించే ప్రయత్నం చేయడం చర్చనీయాంశం అయింది. పనిలోపనిగా.. పాలమూరు-రంగారెడ్డి, డిండి, బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సహకరిస్తే పాలమూరు బిడ్డలు మిమ్మల్ని జీవితకాలం గుర్తుంచుకుంటారని పొగిడే ప్రయత్నం చేశారు. మళ్లీ అంతలోనే.. మమ్మల్ని బతకనివ్వండి. మా విజ్ఞప్తులను వినకపోతే పోరాటం చేసి సాధించుకునే శక్తి ఉంది. దానికి నేనే నాయకత్వం వహిస్తానని బెదిరించే కోణాన్నీ ఆవిష్కరించారు. కానీ ఏపీ నుంచి ఎలాంటి స్పందన లేదు. అది వేరే విషయం.కాగా సుప్రీంకోర్టు ఇచ్చిన వెసులుబాటు ప్రకారం.. తాగునీటి అవసరాల కోసం 7.5 టీఎంసీలతో ప్రాజెక్టు నిర్మాణ ం చేపట్టే అవకాశం ఉన్నా, నాటి టీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోనందుకే పనుల వేగం మందగించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కథ!

### మళ్లీ కేసీఆర్ రీ ఎంట్రీ

ఈ నేపథ్యంలో ప్రాజెక్టును మళ్లీ పట్టాలకెక్కించాలంటూ కేటీఆర్ గళం విప్పనున్నారు. ఆ మేరకు జనవరిలో ప్రాజెక్టు పరిధిలోని రెండు జిల్లాల్లో భారీ బహిరంగసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అప్పటి వరకూ ఆ బహిరంగసభలకు ఇప్పటినుంచే విస్తృత ప్రచారం కల్పించాలని భావిస్తున్నారు. అక్కడి నుంచి కేసీఆర్ మళ్లీ మునుపటిలా క్రియాశీల రాజకీయాల్లో, చురుకుగా ఉండనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 'ఇప్పుడు కేటీఆర్-హరీష్ దాడితోనే రేవంత్ సర్కారు ఉక్కిరిబిక్కిరవుతోంది. జనవరి నుంచి సార్ రంగప్రవేశం చేస్తే, పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడం పెద్ద కష్టం కాద'ని ఒక ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు.




ఫిరాయింపు ఎమ్మెల్యేలు వస్తారా?

కాగా ఆదివారం నాటి బీఆర్ఎస్ఎల్పీ భేటీకి కాంగ్రెస్ పార్టీకి జంపయిన పదిమంది ఎమ్మెల్యేలు హాజరవుతారా? లేదా? అన్న ఆసక్తికి తెరలేచింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు తేల్చాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీకి సంబంధించిన ఫిరాయింపు పిటిషన్‌ను స్పీకర్ ప్రసాద్‌కుమార్ కొట్టివేశారు. వారంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే తేల్చి చెప్పారు.

ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ బి-ఫారం టికెట్‌పై గెలిచి, కాంగ్రెస్ కండువా కప్పేసుకున్న ఆ అయిదురు.. మరో ఐదుగురు బీఆర్ఎస్ఎల్పీ భేటీకి హాజరవుతారా? లేదా? అన్నది ఉత్కంఠగా మారింది. వీరంతా ఒకవేళ ఆదివారం నాటి బీఆర్ఎస్ఎల్పీ భేటీకి హాజరుకాకపోతే.. స్పీకర్ ప్రకటనకు విశ్వసనీయలేదని, వారంతా కాంగ్రెస్‌లో ఉన్నారు కాబట్టే.. ముఖం చెల్లక బీఆర్ఎస్ఎల్పీ భేటీకి రాలేదని, బీఆర్ఎస్ ఎదురుదాడి చేసేందుకు ఒక అస్త్రం లభించనుంది. అసలు ఈ ఫిరాయింపుదారులను ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబెట్టేందుకే, కేసీఆర్ ఈ వ్యూహాత్మకంగా ఈ భేటీ ఏర్పాటుచేసినట్లు కనిపిస్తోంది.

### వాళ్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలయితే భేటీకి రావాలి

'పార్టీ మారలేదంటూ స్పీకర్ సర్టిఫికెట్ ఇచ్చిన ఆ ఐదుగురు ఎమ్మెల్యేలతోపాటు, బీఆర్ఎస్‌లోనే ఉన్నామని నిస్సిగ్గు-నిర్లజ్జగా చెప్పుకుంటున్న మరో ఐదుగురు నిజంగా బీఆర్ఎస్‌లోనే ఉంటే ఆ పదిమంది ఆదివారం నాటి సమావేశానికి హాజరుకావాల'ని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ సవాల్ చేశారు. 'మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని కాంగ్రెస్ ఆఫీసులో కూర్చుని ప్రెస్‌మీట్ పెట్టిన కడియం శ్రీహరి, మేం దేవుడి గుళ్లో కండువా మాత్రమే కప్పుకున్నామని చెప్పుకుంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నిజంగా దమ్ము-ధైర్యంతోపాటు, తామంతా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ బి ఫారం ఇస్తేనే గెలిచామన్న విశ్వాసం ఉంటే, వాళ్లంతా ఆదివారం నాటి సమావేశానికి హాజరవుతారా"ని దాసోజు విశ్లేషించారు.






## శంషాబాద్ మండలంలో విజయం సాధించిన బీజేపీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్‌లు రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్‌తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ తో



కలిసి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గౌరవనీయులు జి. కిషన్ రెడ్డి మరియు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సర్పంచ్‌లకు పలు విలువైన సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ రోజు రోజుకు పెరుగుతోందని పేర్కొన్న ఆయన, 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు..

## ఎస్సైని సన్మానించిన కొండాపురం నూతన సర్పంచ్ వెంకట్ రెడ్డి

మోటకొండూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
మోటకోండూరు మండలంలోని కొండాపురం గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా



ఎన్నికైన కొప్పుల వెంకట్ రెడ్డి స్థానిక ఎస్సై డి.అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం ఎస్సై నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కొండ పంచాక్షరి, తుమ్మల సంపత్ రెడ్డి, గుడ్డేటి రమేష్ అనుష, కీసరి మనీ, కొప్పుల సుభద్ర, గ్రామస్తులు కొప్పుల మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్

**చంద్రమ్మ కుటుంబానికి 55000/-**
**ఆర్థిక సాయం అందించిన కాసుల సురేష్**

మహేశ్వరం, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం కొరిమి చంద్రమ్మ, మన మధ్య లేరని తెలుపుటకు చింతిస్తున్నాము. గత 30 సంవత్సరాలుగా సిరిగిరిపురం



ప్రాథమిక పాఠశాలలో ఎనలేని సేవలు అందించారు. వారికి గ్రామస్తులు ప్రతి ఒక్క విద్యార్థి కూడా రుణపడి ఉంటారని తెలుపుచున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచున్నాము.

వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి చంద్రమ్మ, అంత్యక్రియలకు దశదినకర్మ నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 55000/- యాభై ఐదు వేల రూపాయలు అందజేసిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్. గ్రామస్తులు పాల్గొన్నారు.



**రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి**



# నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఘనంగా సత్కరించిన రాష్ట్ర బిజెపి అధినాయకత్వం

మహేశ్వరం, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
తెలంగాణలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే – బిజెపి చీఫ్ ఎన్. రామచందర్ రావు,

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం కందుకూరు మండలాలలో ఘన విజయం సాధించినటువంటి భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను మరియు వారి యొక్క పాలకవర్గాన్ని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు,ఆధ్వర్యంలో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీకి విశేష ఆదరణ లభించిందని అన్నారు.

రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని... నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.


తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్న కందుకూరు మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి గారు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు అంజి రెడ్డి, యాదిష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన సదస్సు

**డిసెంబర్ 20 నుంచి యూరియా బుకింగ్ ప్రారంభం**

**మండల వ్యవసాయ అధికారి అనురాధ**






మొయినాబాద్ మున్సిపాలిటీ, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌలభ్యం మరియు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించే లక్ష్యంతో ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా ఎరువుల బుకింగ్ సదుపాయాన్ని ప్రవేశపెడుతోంది. ఈ విధానం డిసెంబర్ 22, 2025 నుంచి ప్రయోగాత్మకంగా అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో మోయినా బాద్ మండలంలోని రైతు వేదిక మోయినాబాద్ క్లస్టర్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి శ్రీమతి పి. అనురాధ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఇకపై స్మార్ట్ ఫోన్ ద్వారా ఇంటి నుంచే యూరియా ఎరువులను బుక్ చేసుకోవచ్చుని, మొబైల్ నంబర్ మరియు ఓటిపి ఆధారంగా లాగిన్ అయి, పట్టాదార్ పాస్‌బుక్ నంబర్ నమోదు చేయడం ద్వారా భూమి వివరాలు ఆటోమేటిక్‌గా యాప్‌లో కనిపిస్తాయని తెలిపారు. పంట రకం మరియు సాగు విస్తీర్ణం ఆధారంగా అర్హత కలిగిన యూరియా బ్యాగుల సంఖ్యను యాప్ చూపిస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ ఎన్. సునీల్ కుమార్, శ్రీ ఏ. కుమార్, శ్రీ టి. వరుణ్ కుమార్ రైతులకు యాప్ డౌన్‌లోడ్ విధానం, లాగిన్ ప్రక్రియ, పంట మరియు భూమి వివరాల నమోదు, యూరియా బుకింగ్ విధానంపై ప్రత్యక్ష శిక్షణ (ప్రాక్టికల్ ట్రైనింగ్) అందించారు. కౌలు రైతులకు కూడా పట్టాదారు ఓటిపి అప్రూవల్ ద్వారా యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు.

భూమి విస్తీర్ణం ఆధారంగా యూరియా కేటాయింపును స్పెల్స్ విధానంలో అమలు చేస్తారని, ప్రతి స్పెల్ మధ్య 15 రోజుల గ్యాప్ ఉంటుందని తెలిపారు. యూరియా బుకింగ్ పూర్తయ్యాక జారీ చేసే బుకింగ్ ఐడి సాధారణంగా 24 గంటలు మాత్రమే చెల్లుబాటు అవుతుందని తెలిపారు.

ఈ డిజిటల్ విధానం వల్ల నకిలీ యూరియా నివారణ, బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణ, డీలర్ షాప్‌ల వద్ద క్యూ లైన్లు తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం యాప్‌లో యూరియా మాత్రమే అందుబాటులో ఉండగా, డిఏపి మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులు పాత విధానంలోనే కొనుగోలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.రైతులు అవసరమైతే తమ సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల ఏఈఓ సహాయం తీసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ డిజిటల్ యూరియా బుకింగ్ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# రాజేంద్రనగర్ మండల టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులుగా బి. యాదయ్య ఎన్నిక**

**ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు ఐక్యం కావాలి: కే. గోపాల్ నాయక్**




మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నూతన మండల కమిటీని శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్, శివరాంపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బి.యాదయ్య (జి.హెచ్.ఎస్, రాజేంద్రనగర్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం.డి. సాధాత్ అలీ (జిల్లా పరిషత్ హై స్కూల్, పద్మశాలిపురం), పి. నాగమణి (జిల్లా పరిషత్ హై స్కూల్, మైలర్ దేవ్‌పల్లి) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎ. మహేశ్వర్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నేతాజీ నగర్), కోశాధికారిగా పరమేశ్వర్ (జిల్లా పరిషత్ హై స్కూల్, శివరాంపల్లి) ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా 26 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.

అదేవిధంగా జిల్లా ప్రతినిధులుగా సీత్యానాయక్, వై. శ్రీనివాస్ రెడ్డి, జి. నందన, ఉదయలక్ష్మి, బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కే. గోపాల్ నాయక్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్య బలంగా ఉన్నప్పుడే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అందుకు ఉపాధ్యాయులుగా అందరం కృషి చేయాలని ఆయన కోరారు.





# కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్లొల్ల కార్తీక్ రెడ్డి

**మణికొండలో బీఆర్ఎస్ కార్యకర్తల ఐక్యతే లక్ష్యం**

**కట్టుగా ముందుకు సాగాలని పిలుపు**

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
మణికొండ బీఆర్ఎస్ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మణికొండ మున్సిపాలిటీ రెండు డివిజన్లుగా ఉన్నప్పటికీ రాబోయే రోజుల్లో మూడు లేదా నాలుగు డివిజన్లుగా విభజించినా, అంతర్గత బేధాభిప్రాయాలకు తావు లేకుండా అందరూ ఐక్యంగా పనిచేస్తూ గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో డబ్బులకు లొంగకుండా, "ఎర్రు దాటేదాక ఓడ మల్లన్న – ఎర్రు దాటిన తర్వాత బోడ మల్లన్న" అన్న చందాన పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీలు మారే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని కార్యకర్తలకు సూచించారు. అలాగే ప్రస్తుత శాసనసభ్యుడు ఏ పార్టీలో కొనసాగుతున్నాడో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, గత మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకత్వ లోపం కారణంగా సమిష్టిగా పోటీ చేయలేకపోయామని, ఫలితంగా మన వాళ్లే మన వాళ్లను ఓడించిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇకపై అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఐక్యంగా పనిచేస్తూ విజయం సాధిస్తామని స్పష్టం చేశారు. చర్చల సందర్భంగా గత ఎన్నికల్లో నమోదు అయిన ఓటర్లలో కేవలం 48 శాతం మాత్రమే ఓటు హక్కును వినియోగిం చుకున్నారని, మిగిలిన 52 శాతం ఓటర్లను ప్రభావితం చేస్తూ పార్టీ పట్ల విశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందని నిర్ణయించారు. అలాగే రెండు లక్షల పైచిలుకు జనాభా ఉన్న మణికొండ మున్సిపాలిటీలో కేవలం 90 వేల మంది మాత్రమే ఓటర్లుగా నమోదు కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, మిగిలిన ప్రజలను ఓటర్లుగా నమోదు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకుడు చిన్నపాగ హుస్సేన్ ఇటీవల దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం ముత్యాలంపల్లి గ్రామం నాలుగో వార్డ్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా చిరు సత్కారం చేశారు. అనంతరం స్థానిక హీరు సింగ్ ఆధ్వర్యంలో వారి స్నేహబృందం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ధనుర్మాస మహోత్సవాలు

**శ్రీ వెంకన్న గుట్ట ఆలయంలో భక్తి వైభవంగా తిరుప్పావై పఠనం**

**- పల్లకీ సేవలో భక్తుల సందడి**

**బ్రహ్మముహూర్తంలో ప్రారంభమైన ధనుర్మాస పూజలు**

**శ్రీ వెంకన్న గుట్ట ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం**





**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ వెంకన్న గుట్టపై ఉన్న శ్రీ పద్మావతి గోదా సమేత సాలగ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాస ఆరంభాన్ని పురస్కరించుకుని ఉదయం బ్రహ్మముహూర్తంలో తిరుప్పావై పఠనం ఘనంగా జరిగింది. అనంతరం స్వామివారికి మరియు గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, సేవాకాలం, మహామంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. తిరుప్పావై పాశురాల పఠనంతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది. అనంతరం పల్లకీ సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లకీ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, ధనుర్మాసం శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసమని, గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాల పఠనం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, సౌభాగ్యం కలుగుతాయని తెలిపారు. ఈ మాసంలో చేసే సేవలు, పూజలు విశేష ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు.

కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న తిరుప్పావై పఠనం, గోదాదేవి అమ్మవారి ప్రత్యేక పూజలు, పల్లకీ సేవా కార్యక్రమాలను భక్తులు శాంతి యుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు ఉదయం బ్రహ్మముహూర్తంలో ప్రత్యేక సేవలు కొనసాగుతున్నాయని, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ సక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు. ధనుర్మాసం ముగిసే వరకు ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. భక్తులు మాట్లాడుతూ, ధనుర్మాసంలో తిరుప్పావై పఠనం చేయడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుందని, కుటుంబానికి శుభఫలితాలు కలుగుతాయని తెలిపారు. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారి దర్శనం, గోదాదేవి అమ్మవారి పూజలు ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇచ్చాయని అన్నారు. పల్లకీ సేవలో పాల్గొనడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని, ఈ సేవ ద్వారా భగవంతుని అనుగ్రహం మరింతగా లభిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతకు ఆధ్యాత్మికతపై ఆసక్తి పెంచుతాయని, ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని భక్తులు అభిప్రాయపడ్డారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**రామన్నపేట, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పథకంగా మార్చే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామీణ పేదలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని జీ-రామ్-జీ గా పేరు మార్చి రాష్ట్రాల వాటా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.



ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటును అందిస్తున్న ముఖ్యమైన పేదల చట్టాన్ని నేరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపుతున్నారని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించారు. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం కూడా ఇవ్వలేదు. సెలెక్ట్ కమిటీకి పంపాలన డిమాండ్ ను తిరస్కరించారు. ఇది పూర్తిగా నియంతృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టే అన్నారు. పేదల కంచంలో మట్టి పోసి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిజెపి విధానాలను గ్రామీణ ప్రజలు తిరస్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్,ఉప సర్పంచ్ ముక్కముల మల్లేష్,మేడి ముకుందం,అప్పం సురేందర్, బావండ్లపల్లి సత్యం,గంటెపాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఓడిపోయిన సర్పంచులే ముఖ్యులు

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన సర్పంచ్ లే ముఖ్యులని, వారితోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో గెలిచిన సర్పంచ్‌లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పిల్లాంఖపల్లి గ్రామ నాయకుడు బండారు లక్ష్మణ్ గౌడ్ 50 మందితో కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణం గ్రామాల్లో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో 52 శాతం ఓట్లు రాగా సర్పంచ్ ఎన్నికలలో 55% ఓట్లు రావడంతో గ్రాఫ్ పెరిగిందని అన్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలందరికీ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. హెచ్ఎండిఏ నిదుల తో జూలూరు -రుద్ర వెల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. భువనగిరి నియోజక వర్గంలో గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే లేక అభివృద్ధి కుంటుపడిందని, ఈ రెండు సంవత్సరాల నుండి అభివృద్ధి తోపాటు సర్పంచ్ల సంఖ్య పెరిగిందని అన్నారు.

పర్యటన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఆర్ ఐ గుత్త వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేష్, మర్రి నరసింహారెడ్డి , నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, తడక రమేష్, మన్నెం వెంకట్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, గునిగంటి రమేష్, బండారు ప్రకాష్ రెడ్డి, కాసుల అంజయ్య, ఫకీరు నర్సిరెడ్డి, తోట శ్రీనివాస్, నూతన సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
పాత జ్ఞాపకాలు పలకరించాయి.. నాటి స్నేహాలు చిగురించాయి.. గురుశిష్యుల బంధం మరోసారి ఉప్పొంగింది. విజ్ఞాన్స్ పూర్వ




విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఈ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. శనివారం ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గురువులకు పాదాభివందనాలు చేస్తూ.. వారిని సత్కరించి, జ్ఞాపికలను అందజేసి తమ కృతజ్ఞతను చాటు



కున్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ అలమ్నై లింకేజెస్ జాయింట్ డీన్ ప్రొఫెసర్ మండపాటి రమేశ్ నాయుడు మాట్లాడుతూ.. "విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు నిజమైన గౌరవం దక్కుతుంది. విజ్ఞాన్ క్రమశిక్షణతో ఎదిగిన విద్యార్థులు నేడు సమాజంలో కీలక బాధ్యతల్లో ఉండటం గర్వకారణం" అని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి పూర్వ విద్యార్థులు హాజరై ఈ వేడుకను విజయవంతం చేశారు.

**తెలంగాణ అలమ్నై ఛాప్టర్ ప్రారంభం**

కార్యక్రమంలో విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థులను మరియు క్యాంపస్‌ను అనుసంధానించే తెలంగాణ అలమ్నై ఛాప్టర్‌ను ప్రారంభించారు. కొత్తగా ప్రారంభమైన అలమ్నై ఛాప్టర్ ఒక శక్తివంతమైన వేదికగా పనిచేస్తుందని ప్రొఫెసర్ మండపాటి రమేశ్ నాయుడు పేర్కొన్నారు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ఈ వేదిక ద్వారా సీనియర్ విద్యార్థులు తమ వృత్తిపరమైన అనుభవాలను జూనియర్లతో పంచుకుంటారని చెప్పారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఉపాధి, ఉన్నత విద్య విషయాల్లో మార్గదర్శనం చేస్తారని తెలిపారు. అలాగే ఈ నెట్‌వర్క్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతారన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




# ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే కుంభంను ఆహ్వానించిన సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి

**వలిగొండ, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం వెంకట్ పాపిరెడ్డి శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారినివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, ఈనెల 22న సోమవారం జరిగే సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రమాణ




స్వీకారానికి తప్పక హాజరు అవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్ రెడ్డి, కుంభం ఉపేందర్ రెడ్డి, కుంభం లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, పులగుర్ల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రతిజ్ఞ

**యాదాద్రి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో బాగంగా ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రం లోని సంఘమిత్ర కార్యాలయంలో సంస్థ మండల కో ఆర్డినేటర్ కురిమేటి యాదయ్య అన్ని గ్రామాల సంఘ బంధం అధ్యక్షులు కార్యదర్శి ,మరియు కోశాధికారులకు "బాలల హక్కులు ,బాల్యవివాహాల



నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై అవగాహన కల్పించి వారితో బాల్యవివాహాల నిర్మూలన కొరకు సామాజిక బాధ్యతగా1098, 100 ,112 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సంఘమిత్ర అధ్యక్షురాలు రచ్చ పల్లవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోనీడ్ ఎన్ జి వో అధ్యక్షులు కే.శ్రీశైలం,వెలుగు ఆఫీసు అకౌంటెంట్ నల్ల చంద్ర స్వామి,దుంప కవిత, గుండు మాధవి, యాస మానస తదితరులు పాల్గొన్నారు.



# మోటకొండూరులో అయ్యప్ప స్వామి ఆలయంలో మహా గణపతి హోమం

**మోటకొండూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
మోటకొండూరు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం లో మహా గణపతి హోమం ను గురు స్వామి శ్రీ రఘునాథరాజు భాస్కరుని ఆధ్వర్యంలో శబరిమల యాత్ర చేయుచున్న స్వాముల కోసం మహా గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ పూజ కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ గురుస్వామి, బచ్చా శ్రీశైలం గురు స్వామి, దయ్యాల పాండు గురు స్వామి, సిరబోయిన వెంకట్ గురుస్వామి, బాల్ద నరసింహ గురుస్వామి, రేగు చంద్రశేఖర్ గురు స్వామి, రేగు ప్రభాకర్ స్వామి, బల్దా మధు స్వామి, రేగు అశోక్ స్వామి ,మాలధారణ స్వాములు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్ ఎన్నికపై డిపిఓకు వినతి పత్రం

**మహేశ్వరం, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఉప సర్పంచ్ ఎన్నికను కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారూ, అధికారులు మాకు ఈ ఎన్నికను ఏవిధంగా నిర్వహిస్తారో,మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించడం జరిగింది, ఈ ఎన్నిక పైన అతి త్వరలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి మా గౌరవ పెద్దలు సీతక్క, ని



మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్, సంప్రదించి సరైన నిర్ణయం తీసుకుంటాం,మరియు ఈ రోజు రంగా రెడ్డి డీపీవో సార్ వినతిపత్రాన్ని అందించి మాకు సరైన న్యాయం చేయాలి అని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోళ్లపడకల్ గ్రామ సర్పంచ్ చేపంగిప్రవీణ్ గ్రామ పెద్దలు,యువకులు,ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.






## బీజేపీ వార్డు మెంబర్‌లను సన్మానించిన మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి

**మోటకొండూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** మూటకొండూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంటెస్ట్ చేసిన అభ్యర్థులకు వార్డు మెంబర్లుగా గెలిచిన అభ్యర్థులకు బీజేపీ మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి చాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిసరి తిరుమలరెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ తండా కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అనంతల పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్ ,మండల ఉపాధ్యక్షుడు గడ్డం రమేష్ ,మండల కోశాధికారి సుల్తాన్ మహేందర్, వార్డు మెంబర్లుగా గెలిచిన అభ్యర్థులు రేగు మల్లేష్ ,ఆలేటి నాగరాజు, పిసరి వెంకటరెడ్డి ,గన్న యుగంధర్ రెడ్డి ,చిన్నం రమేష్ ,మండల నాయకులు బాల నరసింహులు, శనిగరం ప్రదీప్ ,చాడ కొండల్ రెడ్డి ,బొంగు భాస్కర్, భూమండ్ల మురళి. శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, రేగు నాగరాజు, సప్పురి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానం

### రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..

**మొయినాబాద్ మున్సిపాలిటీ, డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
చిల్కూరు బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కలశాల లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారునీలాఫర్ ఆసుపత్రి సౌజన్యంతో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు రమేష్.పుల్లా నరసింహారెడ్డి , మధుస్దన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రావు బారు, అదేవిధంగా కార్యక్రమ సమన్వయకర్త శిరోజ మరియు పార్వతి భాస్కర్ నీలోఫర్ ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల సేమియా గ్రస్తులకు గర్భిణీ స్త్రీలకు చిన్నపిల్లలకు రక్తదానం ప్రాణదానంతో సమానమని నీలోఫర్ రక్తనిధికి దాదాపు 31 యూనిట్ల రక్తం దానం చేసిన విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి



సంవత్సరం చిల్కూరు బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కలశాల విద్యార్థులు రక్తదానం చేస్తూనే ఉంటారని తెలియజేశారు అదేవిధంగా అధ్యాపకులు మరియు విద్యార్థుల సహకారంతో రక్తదాన శిబిరం విజయవంతంగా పూర్తి చేశారు ఇలాంటి మంచి కార్యక్రమంలో కార్యక్రమాల్లో మా కళాశాల పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

## పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం"ను ఆత్మీయ సన్మానం చేసిన భేరి ఓవర్సీస్ గ్రూప్ చైర్మన్.

**మోత్కూరు,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పనకబండ గ్రామ ఉపసర్పంచ్ గా ఇటీవల స్థానిక ఎన్నికల్లో భాజాపాకు చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు. మల్లేశం ఎన్నిక పట్ల



హైదరాబాద్ కి చెందిన ఓవర్సీస్ గ్రూప్ చైర్మన్ అనూష విక్రమ్ బేరి హర్షం వ్యక్తం చేశారు శనివారం హైదరాబాద్ లో వారి నివాసంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపినట్లు శనివారం నాడు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణి

### సర్వ్ నౌవ్ సోషల్ సంస్థ అధ్యక్షులు సుప్రతిమ్, సుషాంత్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం

### పాల్గొన్న నూతన సర్పంచ్, బుడిగే బాలరాజు, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న

**మోటకొండూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
చాడ ,ముత్తి రెడ్డి గూడెం గ్రామాలలో ప్రైమరీ స్కూల్ పిల్లలకు తీవ్ర మైన చలి కాలం సందర్భంగా " సర్వ్ నౌవ్" సోషల్ సంస్థ అధ్యక్షులు సుప్రతిమ్, సుషాంత్‌ల ఆధ్వర్యంలో 50 మంది పిల్లలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు ఉప సర్పంచ్ మంచాల వెంకన్న లు దుప్పట్లు పంచారు. ఈ కార్య క్రమంలో పాటశాల ప్రధానోపాధ్యా యులు, వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు చాడ శ్రీధర్ రెడ్డి , శ్రీనివాస్, శేఖర్, గ్రామ చర్చ్ పాస్టర్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.








# విద్యార్థులలో ఉన్నత సృజనాత్మకత పరిపూర్ణాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

### - మండల విద్యాధికారి మల్లయ్య

**మొయినాబాద్ మున్సిపాలిటీ, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యతను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాధికారి మల్లయ్య అన్నారు శనివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చాలెంజర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో కార్నివల్ కార్యక్రమం హట్టహసంగా జరిగింది ముందుగా మండల విద్యాధికారి మల్లయ్య సహాయత ట్రస్ట్ సభ్యులు రిబ్బన్ కట్ చేసి కార్నివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహిస్తున్న యాక్టివిటీస్ విద్యార్థి తల్లిదండ్రులను ట్రస్ట్ సభ్యులను ఆనందపరిచాయి ముఖ్యంగా విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల



విద్యాధికారి మల్లయ్య అభినందించారు. అనంతరం విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నించుకొని కష్టపడి చదివి తమ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు పాఠశాల యొక్క డిసిప్లిన్ విద్యార్థుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని మరింత అభివృద్ధిలోకి విద్యార్థులను మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని పాఠశాల యజమాన్యానికి సూచించారు అనంతరం సహాయత ట్రస్ట్ సీఈవో సయ్యద్ అనిజుద్దీన్ ట్రెజరర్ ట్రస్ట్ ఇష్తికారుద్దీన్ గౌరీ వారు మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అత్యుత్తమ విద్యను బోధించడానికి ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు

విద్యార్థుల భవిష్యత్తు పాఠ శాల భవిష్యత్తు అని పాఠశాలలో చదివి విద్యార్థులు ఎంతో క్రమ శిక్షణతో విద్యను అభ్యసిస్తారని కొని ఆడారు అనంతరం మండల విద్యాధికారి మల్లయ్యను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు వెంటనే మాఫీ చేయాలి

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య



**మోత్కూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల వ్యక్తిగత లక్ష రూపాయల వరకు రుణాలను రుణమాఫీ ప్రకటించి ఏడాది గడిచినా నేటికీ రుణమాఫీ తాత్సారం చేయడం వరకు ఎంతవరకు సమంజసమని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య నేత ప్రశ్నించారు. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంక్ లలో లోన్ తీసుకొని జీవన ప్రయాణం చేస్తున్న చేనేత కార్మికులకు ఈ రుణమాఫీ పై ఆశతో ఉన్నారని తెలిపారు. ఇటీవల చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును చేనేత కార్మికుల పక్షాన కలిశామని.. ఆ నేపథ్యంలో 10 రోజులల్లో రుణమాఫీ చేస్తామని తమకు తెలియజేసి ప్రకటన కూడా జారీ చేశారన్నారు. రుణమాఫీ విడుదల లోగా ఎన్నికల కోడ్ వచ్చిందని ప్రభుత్వం చెబుతుందని.... మరో పది రోజుల్లో మళ్లీ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున తక్షణమే చేనేత కార్మికులకు ఇచ్చిన రుణమాఫీని వెంటనే విడుదల చేయాలని కన్నయ్య నేత డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిగి దాదాపు 13 సంవత్సరాలు గడిచినప్పటికీ ఎన్నికల నిర్వహించడం లేదని ఈ ఎన్నికలను కూడా తక్షణమే నిర్వహించాలని కోరారు ఈ సమావేశంలో ఆయన వెంట రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య, చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జల్ది రాములు, తాటి లక్ష్మణ్ , గుర్రం అంబదాస్, కందుల వెంకన్న, జల్లి సోమయ్య హరినాథ్ ఉన్నారు.

# ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : తహాశీల్దార్ జ్యోతి

**మోత్కూరు,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
ఎరువుల సరఫరా వ్యవస్థను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తహాశీల్దార్ పి.జ్యోతి కోరారు. శనివారం నాడు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ,(ఏఈ.ఓ) గ్రామపంచాయతీ అధికారులు,(జి.పీవో) ఫీల్డ్ అసిస్టెంట్లు లతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అసౌక్యరాలు కలగకుండా పారదర్శకతో కూడిన విధానాన్ని పాటించాలన్నారు. అనంతరం ఏవో వద్దేమాన్ కీర్తి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎరువులు తీసుకోవడానికి బుకింగ్ మొబైల్ యాప్ పై తెలియని రైతులకు మండలంలో ఉన్న అన్ని ఫర్టిలైజర్స్ దుకాణాల వద్ద ఒక వ్యవసాయ విస్తీర్ణం అధికారి, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ లను కేటాయించి రైతుల వివరాలను నమోదు చేసి ఎరువులు బుక్ ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు విధులను అప్పగించినట్లు తెలిపారు. ఫెర్టిలైజర్స్ దుకాణాల వద్ద కేటాయించిన అధికారులు



రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్, సరఫరా ప్రక్రియ డీలర్ స్థాయిలో పాటించవల్సిన నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించేలా పకడ్బందీగా అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు.



తద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగి నిల్వలు దుర్వినియోగం కాకుండా అర్హులైన రైతులకు మాత్రమే సమయానికి ఎరువులు అందేలా చూడాలనేది ప్రభుత్వం ఉద్దేశమని పేర్కొన్నారు.

# ఖరీఫ్ ముగిసె... రబీ మెరిసే...

### ఈ ఏడాది విస్తారంగా వర్షాలతో నీరు నిల్వ ఉండటంతో పల్లెల్లో మొదలైన సాగు పండుగ...

**మోత్కూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
వానాకాలం సీజన్ ముగిసి, కోతలు పూర్తి కావడంతో పల్లెలు ప్రస్తుతం సరికొత్త కళను సంతరించుకకుంటున్నాయి. రైతన్నలు ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా తదుపరి పంట కోసం



నడుం బిగించడంతో యాసంగి సాగు పనులు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. వానాకాలం పంటల ద్వారా వచ్చిన దిగుబడిని ఇళ్లకు చేర్చుకున్న ఉత్సాహంతో,మళ్లీ పొలాల్లోకి చేరిన అన్నదాతలు దుక్కులు దున్నడం, నేలను చదును చేయడం నాట్లు వేయడం వంటి పనులల్లో నిమగ్నమైయ్యారు. ట్రాక్టర్ల చప్పుడుతో పొలాలు మారుమోగుతుండగా, మట్టిని తిరగవేస్తూ రాబోయే పంటకు భూమిని సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో పొలాల్లో నీటిని నింపి, గట్లను సరిచేస్తూ సాగుకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రధానంగా వరి సాగు చేసే రైతులు ఇప్పటికే విత్తన రకాలను ఎంపిక చేసుకొని నారుమళ్లు పోయడం విశేషం.

పచ్చని నారు ఏపుగా పెరుగుతూ నాట్లకు సిద్ధమవుతుండగా, రైతులు రాత్రి పగలు తేడా లేకుండా నిర్విరంగా కష్టపడుతున్నారు. గత సీజన్‌లో కురిసిన సమృద్ధిగా వర్షాల వల్ల చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారడం, భూగర్భ జలాలు గణనీయంగా పెరగడం ఈ పంటకు రైతులకు ఊరటనిచ్చింది .కొన్ని చోట్ల నీటి ఇబ్బందులు తక్కువగా ఉండటంతో కేవలం వరి మాత్రమే కాకుండా, ఆరుతడి పంటలైన మొక్కజొన్న, వేరుశనగ, మినుము వంటి పంటల



వైపు కూడా ఆ"యా రైతులు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్ డిమాండ్‌ను బట్టి లాభసాటి పంటలను ఎంచుకుంటూ, నేల సారాన్ని పెంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విత్తన శుద్ధి, సరైన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక యాంత్రీకరణను జోడించి సాగు చేయడంలో రైతులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు.




## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈ సోమవారం (22.12.2025) నుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి హాజరై వారి ఫిర్యాదులను సమర్పించుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**నల్లగొండ,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
యునైటెడ్ పాస్టర్ నల్గొండ కాన్స్టెన్సీ ఆధ్వర్యంలో యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ సెమీ క్రిస్మస్ మల్లె పెల్లి వారి గూడెం బేతనీయ క్రిస్టియన్ మినిస్ట్రీస్ క్యాంపస్ లో



ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రాజీవ్ డానియల్ రామగుండం చక్కటి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. పాస్టర్స్ సెమీ క్రిస్మస్ సందర్భంగా బేతనీయ మినిస్ట్రీస్ డైరెక్టర్ దాసరి ప్రీతి, ప్రశాంత్ కుమార్ సేవకుల కుటుంబాలకు గిఫ్ట్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే జాన్ బాబు, పుల్లా రాజ్ కుమార్ , పేర్ల శాంసన్, సిహెచ్ జాన్ సామ్యూల్, జేమ్స్, యేసు, రత్నం, ఏసుదాస్, ఫిలిప్, రాజ్, తిమోతి, గిద్యోను, శ్రీకాంత్, ఇంకా ఆయా ప్రాంతాల నుండి దాదాపు 250 మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సన్మాన కార్యక్రమానికి స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి

**నల్లగొండ,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
ఈనెల 23 న నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్, కేటీఆర్ చే జరిగే సన్మాన కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థల పరిశీలన చేసి, ఏర్పాట్లకు తగు సూచనలు చేసిన.. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి,జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్,, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు వెంట ఉన్నారు.

## డాక్టర్ భవాని సాగర్‌కి వినతి పత్రం

**సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుల సునీత**

**నాంపల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని సాగర్ గారికి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి ఇవ్వడం జరిగింది. లెప్రసీ మూడు సంవత్సరాల నుండి పెండింగ్ సర్వే డబ్బులు మరియు ఎన్నికల్లో పాల్గొన్న డబ్బులు లెప్రసీ సర్వే మేము చెయ్యము తక్షణమే ఆశా వర్కర్ల అకౌంట్లో వెయ్యాలి. సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ ఆశ వర్కర్లని ప్రతి పనిలో ప్రభుత్వ సర్వేల్లో పనిచేయించుకొని డబ్బులు చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా సర్వే చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా మళ్ళీ ఇప్పుడు చేయాలని అంటూ ఇబ్బందులకు గురి చేస్తూ మరియు ఎన్నికలు మూడువిడతలుగా జరిగిన ఎన్నికల్లో డబ్బులు ఇవ్వ



కుండా ఆశా వర్కర్లు హాస్పిటల్లో శుభ్రం చేయాలంటూ లెట్ రూమ్ లు శుభ్రం చేయాలంటూ ఇది మీ బాధ్యత అంటూ చెప్పడం చాలా బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు లేదంటే మీరు ఆశా వర్కర్ కి 100 రూపాయలు చెల్లించి ఒక వర్కర్ ని పెట్టి పని చేయించాలి అనడం ఆందోళన కారణమని ఆమె అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం తప్పదని ఆమె అన్నారు వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల అధ్యక్షురాలు రామవత్ కవిత, కోరే లలిత, విజయలక్ష్మి, సిర్ర మమత,లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.





# ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
రైతులకు అవసరమైన యూరియా ,ఎరువులు సమయానికి, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలో "మన గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ"లో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించారు.

ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకుని, నేరుగా సమీప డీలర్ వద్ద పొందే సౌకర్యం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు.ఇకపై ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండదని, ఎరువుల అక్రమ నిల్వలు, దళారుల బెడద తగ్గుతుందని చెప్పారు. యాప్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా యూరియా సరఫరా ,పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, ప్రతి రైతుకు న్యాయంగా ఎరువులు అందుతాయని స్పష్టం చేశారు.రైతులు తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్, భూమి వివరాలతో ఎరువులకై



నమోదు చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ అధికారులు, డీలర్లు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.డిజిటల్ వ్యవస్థల ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు జిల్లా ,మండల స్థాయి లో ఎంత యూరియా డీలర్ల దగ్గర ఉన్నదో ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.ఇది శాస్త్రీయమైన యాప్ అని, ఒక రైతుకు ఉన్న 5 ఎకరాల వ్యవసాయంలో ఎంతవరకు యూరియా అవసరామో ఈ యాప్ ద్వారా ఇస్తారన్నారు. ఈ యాప్ నిపుణులు తయారు చేశారని, చిన్న చిన్న మార్పు చేర్పులు అవసరమైనా, లేదా రైతులకు ఏమైనా సమస్యలుంటే ఏవో లేదా జెడిఎ దృష్టికి తీసుకురావాలనికోరారు. ఈ ఆప్ వల్ల బోగస్ కంపెనీలు లేకుండా, బ్లాక్ మార్కెట్ జరగకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ ఆప్ పట్ల రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, వ్యవసాయ శాఖ మంచి అడుగు వేసిందని,అవసరమైతే రెవిన్యూ సిబ్బందిని ఉపయోగించుకుంటామని తెలిపారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ని రైతులు ఉపయోగించుకొని రాష్ట్రంలో నల్లగొండ నెంబర్ వన్ స్థానాన్ని పొందే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరు శ్రీనివాస్,పి ఏ సి ఎస్ డైరెక్టర్ సంపత్ రెడ్డి,ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసే మోడీ చర్యలను వ్యతిరేకించండి

**పని హక్కుపై బీజేపీ ప్రభుత్వం దాడిని ఖండించండి**

**నల్లగొండ,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి జి రాం జి 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర వికసితభారత్ రోజ్ గార్ అజీవిక మిషన్ (గ్రామీణ)( వి బి- జి రామ్ జి) 2025 బిల్లు రద్దు చేయాలని ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందిలి. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చెయ్యబోతున్నారో మోడీ ప్రభుత్వం దగ్గర స్పష్టత లేదని విమర్శించారు. ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని అన్నారు. వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుండి జూన్ 20 వరకు 75%కు పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అంటే వ్యవసాయ పనులు పెద్దగా లేని సమయంలో రైతులకు msp, పంట పెట్టుబడి నుండి తప్పించుకోవటానికి కదా అన్నారు. ఇప్పటి వరకు 90% ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 10% వాటా దళం ఉండేదని ఇప్పుడు 40 % వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనె కుట్రలో భాగంగానే రాష్ట్రాలపై భారం వెయ్యటం మని అన్నారు. పనులను 4 రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చారని అంటే యంత్రాలు , కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చటమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రలల్లో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని ఇప్పుడు ఉన్న దానిని కొత్త బిల్లులో రద్దు చేశారని విమర్శించారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలని ఉన్న నిబంధన ఇప్పుడు తొలిగించారని అన్నారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీం కోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింక్ , కొలతలతో వేతనాలు ఇస్తూ




రెండు పూటల హాజరు, kyc చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళనకు చేస్తుంటే ఇప్పుడు బయమెట్రిక్, ai, జీపీఎస్ ను చట్ట బద్దం చెయ్యటం కంటే పేదలను ఉపాధి హామీ నుండి తొలగించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఇప్పటి వరకూ పంచాయతీలు ప్రధాన పాత్ర ఉన్నదని ఇప్పుడు అన్ని అధికారాలు కేంద్రంకు ఉంటాయని, చివరకు సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీతో చేస్తామని ప్రభుత్వం చెబుతుందని దీని వలన ఉపయోగం ఎవరికి ఉంటుందని అడిగారు. ఉపాధి హామీ నిధులతో ఎస్సీ ,ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం ఇస్తున్న భూముల అభివృద్ధి, కాలనీల అభివృద్ధి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, నివాస ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఉపాధి నిధులు మంజూరు చేస్తూ పనులు చేపట్టడం జరిగిందని ఇప్పుడు వాటి ప్రస్తావనే లేకుండా పోయిందని,ఇలాంటి అనేక అంశాలు ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా అనేకం ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి పూర్తిగా నిర్వీర్యం , రద్దు ఇప్పుడున్న ఉపాధి చట్టం ఉందని అన్నారు.జీవితవవసరాలు అజీవికగా మార్చటం అంటే ఉపాధి హామీ లక్ష్యంపై దాడి చేయడం తప్ప మరేమీ కాదని అన్నారు. గ్రామాల్లో పడిపోతున్న ఉపాధి పని దినాల వలన పేదలు బ్రతక లేరని ప్రభుత్వ భాద్యతగా భావించి 100 రోజు ఉపాధి చట్టంగా వచ్చిందని. ఇప్పుడు మిషన్‌గా మార్చటం వల్ల ఉపాధి అవకాశాలు మరింత కుదించటం కోసం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచ్చింది అని అన్నారు. ఈ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా కొద్ది మేరకు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోతవని అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమే ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలకు విస్తరించి మరింత పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కుంభం కృష్ణారెడ్డి అవుట రవీందర్ దండెంపల్లి సరోజ గాదె నరసింహ అద్దంకి నరసింహ ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ఎండి సర్దార్ అలీ ఉడుగుండ్ల రామకృష్ణ గంజి రాజేష్ విష్ణుమూర్తి అనురాధ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్.అశోక్ తల్లిదండ్రులకు నివాళులర్పించిన డేవిడ్ కడియం



**రామన్నపేట,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఇటీవల డాక్టర్ అశోక్ తల్లి మరణించగా శనివారం డేవిడ్ కడియం దంపతులు డేవిడ్ కడియం విజయ ఎలిజబెత్ డాక్టర్ అశోక్ తల్లిదండ్రుల ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ అశోక్ ను పరామర్శించి తల్లి తండ్రి కోల్పోయిన అశోక్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రానున్న రోజులలో ధైర్యంతో ముందుకు పోవాలని అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తన గురువర్యులు ఎప్పటి కప్పుడు ధైర్యం చెప్పి ఇప్పటివరకు అండగా ఉంటున్నందుకు సొంత కుటుంబ సభ్యులుగా గురువర్యులు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు నడుపుతున్నారని సార్ బాటలో నడవడం గొప్ప విషయం డాక్టర్ ఎన్ అశోక్ తెలియజేశారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ ఏకపక్షంగా పార్లమెంట్లో తనకు నచ్చిన విధంగా ఆమోదింప చేయడం దారుణమన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి గాంధీ పేరును మార్చి రాముడు పేరు పెట్టి పేదల పొట్ట కొట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈ బిల్లు వల్ల వ్యవసాయ కూలీలు పేదలు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో మోడీ దగ్గర స్పష్టత లేదన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టి బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నీరు గారుస్తుందని ఆయన ఆరోపించారు.

పని దినాలు పెంచామనే పేరుతో కూలీల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడున్న చట్టంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉండగా దాని 60 శాతానికి కోత పెడుతూ, 40 శాతం నిధులను ఆ రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని ఈ బిల్లులో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, గౌసియా బేగం, కొత్తపల్లి నరసింహ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, కావలి చిరంజీవి, లింగస్వామి, గంట వెంకన్న, బొమ్మర గోని లింగస్వామి, దోటి జగన్, రామ్మూర్తి, శ్రీను, ఆకాష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ప్రతి జిల్లాలో రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్,విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకొని రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలి..**

**రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు ,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారు. ఇందులో రవాణా శాఖ , ఆర్టీసీ , విద్యా శాఖ అధికారులు , పోలీస్ , ట్రాఫిక్ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో ,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు.

ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చు.. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025 లో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేయటం ద్వారా జాతీయ రహదారి మంత్రి నితిన్ గడ్కరీ చేత అభినందనలు పోదామని చెప్పారు.

2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు – సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై %చీజజ% బృందాల ద్వారా అవగాహన ,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో మరియు సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లు మరియు వీడియోలు ,హోర్డింగ్‌ల ద్వారా అవగాహన ,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్ప్లేలు మరియు అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక-ప్రమాదకర కారిడార్లు,బ్లాక్ స్పాట్‌లని గుర్తించి వాటిని తొలగించాలి. అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలి.రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఆర్టీఏ మెంబర్లు , నూత నంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ ,పోలీస్ ,ఆర్టీసీ ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి సాయి కృష్ణ,ఆర్టీసీ, ఆర్అండ్ బి, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడమే బిజెపి లక్ష్యం

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ**

చౌటుప్పల్, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో వికాసి భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ అజ్విక మిషన్ వి బి జి రాంజీ బిల్లును తీసుకొచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లలో ఏకపక్ష ఆమోదించుకుంది దీని వ్యతిరేకిస్తూ ఈరోజు శనివారం రోజున అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది గ్రామీణ పేద ప్రజలు జీవన ఉపాధి గా ఉన్న ఉపాధి కి తూట్లు పొడవడమే బిజెపి కి దేశభక్తి అని అన్నారు వామపక్షాల పోరాటంతో 2005లో ఉపాధి హామీ చట్టాన్ని పోరాడి సాధించుకున్నారు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకొచ్చిన విబి జి రామ్ జి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు ఉపాధి



హామీ చట్టంలో గతంలో రాష్ట్ర 10% వాటా కేంద్రం వాటా 90% ఉండేది జి రాంజీ పేరుతో కొత్త చట్టంలో రాష్ట్రం 40% కేంద్ర ప్రభుత్వం 60% వాటాగా నిర్ణయించడం వలన రాష్ట్ర ప్రభుత్వాలకు అధిక భారం పడుతుంది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే వాటాలలో వివిధ రకాలుగా కోతలు పెడుతూ రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనం పరుస్తా ఉన్నది కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వైఖరితో కార్మిక హక్కులను నెమ్మదిగా తూర్చి పెట్టుకోవడానికి అలాగే సామాజిక సంక్షేమ ఉపాధి పద్ధతి నుంచి దృష్టి మళ్లించడానికి ముద్దు పేర్లు పెడుతూ తేనె పూసిన కత్తి లాగా పేదలకు భారంగా మారుతున్నది పేదలను నిరుపేదలుగా చేయడమే బిజెపి లక్ష్యం అని కార్పొరేట్ వ్యక్తులను మరింత ధనవంతులం చేయాలని వారికి బ్యాంకులలో తీసుకున్న రుణాన్ని పెద్ద ఎత్తున రుణాలు మాఫీ చేస్తూ పేదలకు పని లేకుండా చేస్తున్నది

ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య కల్లూరి నాగమణి పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్ వోల్దాస్ అంజయ్య వోల్దాస్ వెంకటేష్ కొత్త లక్ష్మయ్య కొత్త లలిత పట్టణ డివైఎఫ్ఐ అధ్యక్షులు మధ్యబోయిన సుందరయ్య కార్యదర్శులు ఎండి సలీం సిఐటియు నాయకులు శ్రీనివాస్ రెడ్డి డ్రైవర్స్ శ్రీధర్..

# గొడవపడి రైలు నుండి దూకి మృతి చెందిన నవ దంపతులు

**.. మృతిలో ట్విస్ట్**

యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో నవదంపతులు రైలు నుండి జారిపడి మృతి చెందిన ఘటనలో ట్విస్ట్ నెలకొన్నది. వారిది జారిపడి మృతి చెందిన సంఘటన కాదని వారు మధ్య ఏర్పడ్డ గొడవతో దూకి



మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావు పల్లి కి చెందిన కోరాడ సింహాచలం, భవానికి గత రెండు నెలల క్రితం వివాహం జరిగింది. వీరు హైదరాబాదులో జగద్గిరిగుట్ట లో నివాసం ఉంటున్నారు. విజయవాడలోని బంధువుల ఇంటికి వెళ్లే అందుకు మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రైలులో బయలుదేరుగా వంగపల్లి రైల్వే స్టేషన్ దాటాక డోర్ వద్ద నుండి కింద పడి మృతి చెందారు. వీరు ప్రమాదవశాత్తు మరణించారని అందరూ అనుకుంటూ ఉండగా ఈ కేసులో ట్విస్ట్ నెలకొన్నది. ఈ నవ దంపతులు రైలు ప్రయాణంలోనే గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో నవవధువు భవాని రైలు నుండి దూకుతానని బెదిరిస్తుంటే భర్త సింహాచలం ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేశారు. క్షణికావేశంలో ఆమె రైలు నుంచి దూకగా సింహాచలం సైతం దూకేశాడు. రైలు వేగంగా ప్రయాణిస్తుండడంతో దూకిన నవ దంపతులిద్దరూ మరణించారు. దీనికి సంబంధించిన వీడియోను తోటి ప్రయాణికుడు రికార్డు చేశారు.



# ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

చండూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మోగుదాల వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సిపిఎం పార్టీవార్డు మెంబర్లను ఆయన అభినందించడంతోపాటు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు. యాసంగి సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు వారి ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు. నేర్మట గ్రామంలో సిపిఎం పార్టీ వార్డు మెంబర్లను గెలిపించినందుకు ఆ గ్రామ ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే నాయకులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, బల్లెం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21న జరగనున్న జాతీయ లోక్-అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- **రాజీ మార్గమే రాజ మార్గం ! రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు.**
- **గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం తేజం రెడ్డి..**

గుండాల, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దు కోవడానికి రాజీమార్గమే. రాజమార్గం డిసెంబర్ 21న ఆదివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తేజం రెడ్డి తెలిపారు.



డిసెంబర్ 21న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, మండల వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ – అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం, ధనం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. రాజీ ద్వారా అందరికీ న్యాయం త్వరగా లభిస్తుందని పేర్కొన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చేసుకోవాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని తెలిపారు.

# అండర్ -17 విభాగంలో తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థినిలు

కోరుట్ల, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో ఈ నెల 12,13, 14 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో నేషనల్ పూమ్సే రిఫరీ సెమినార్ డాన్ ప్రమోషన్ టెస్టులో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కి చెందిన పోగుల అమిత్యా, చిలివేరి అశ్విక విద్యార్థినిలు పాల్గొని అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి తైక్వాండో బ్లాక్ బెల్ట్ ను ప్రముఖ సౌత్ కొరియన్ మాస్టర్ లివాన్ యాంగ్ లీ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 8th డాన్ ఇంటర్నేషనల్ తైక్వాండో డైరెక్టర్ ఎట్



సౌత్ కొరియా ఎంబసీ మెంబర్ చేతుల మీదుగా స్వీకరించారని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంత చిన్న వయసులో అండర్ 17 విభాగంలో అత్యంత కష్టసాధ్యమైన తైక్వాండో బ్లాక్ బెల్ట్ను సాధించడం చాలా గొప్ప విషయం అని, విద్యార్థులను చదువుతో పాటుగా గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్ పిల్లలకు శారీరక దృఢత్వం, మానసికంగా ధైర్యాన్ని ఇచ్చే మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణ లను కూడా మా స్కూల్ ప్రోత్సహిస్తుందని ప్రిన్సిపల్ ఈ సందర్భంగా తెలిపారు... తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్లేయర్స్ అమిత్యా, అశ్విక లను వారి కెపిఎస్ తైక్వాండో కోచ్ మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్ నావనంది రమేష్,తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, స్కూలు అధ్యాపక బృందం అభినందించారు.

# యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):
యూరియా మానిటరింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం న ఏవో శైలజ యూరియా మానిటరింగ్ (బుకింగ్)యాప్‌పై గ్రామపంచాయతీ కార్యదర్శులు పరిపాలన అధికా



రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తన ఇంటి వద్ద నుండి తన స్మార్ట్ ఫోన్ ద్వారా తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. వరి పంట గాను ఎకరానికి రెండున్నర బస్తాలు యూరియా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు యూరియా బుక్ చేసుకున్న 24 గంటలో యూరియాను తీసుకెళ్లాలని లేనిచో అది క్యాన్సిల్ అవుతుందని పేర్కొన్నారు. యూరియా బుకింగ్ యాప్ లో యాదాద్రి జిల్లాలో ఎక్కడుండైనా తీసుకోవచ్చని తెలిపారు. ఈ విధానము ఈనెల 22 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారిని శైలజ, ఎంపీ ఓ మసీద్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పరిపాలన అధికారులు, ఏ ఈ ఓ లు నరేష్, శ్వేత, పవిత్ర న్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద కాలంలో ఆపద్బాంధవు

**- 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం**

నల్గొండ, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):



నల్గొండలో 108 అంబులెన్స్ సేవలు మరింత మెరుగ్గా కొత్త టెక్నాలజీతో సేవలందిస్తుంది అందులో పని చేసే టెక్నీషియన్ పైలెట్స్ తమ యొక్క విధులను సరైన రీతిలో పేషెంట్ కి అవసరమైన నూతన టెక్నాలజీతో ప్రథమ చికిత్స చేయడం జరుగుతుంది ఈ సీజన్లో వచ్చే గుండెపోటు మరియు పక్షవాతానికి సంబంధించి సరైన సరైన సమయంలో స్పందించి వారికి మోతాదులో ఆక్సిజన్ మరియు వివిధ ఇంజక్షన్స్ ద్వారా వారిని త్వరగా స్పందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో 108 అంబులెన్స్ ఉంటుందని ప్రజలకు చేరువలో ఉంటాయని సూపర్వైజర్ మధు మరియు ప్రోగ్రామ్ మేనేజర్ సలీం ఆధ్వర్యంలో 108 సర్వీసులు నిరంతరాయంగా ప్రజలకు సేవలందిస్తున్నాయి. ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## మృత్యుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన జనసేన నాయకులు జోగు శ్రీకాంత్

**చిట్యాల, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రెడ్డపాక శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ జనసేన నాయకులు జోగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ఎప్పుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని జనసేన పార్టీ తరఫున హామీ ఇస్తున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోయగూర విద్యాసాగర్. బొడిగ నవీన్ కంకల వినయ్ రెడపాక కిషోర్ బండమణి. పాల్గొన్నారు.

## ట్విన్ టవర్స్‌ను ఆవిష్కరించిన చిన జీయర్ స్వామి





**హైదరాబాద్, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ నగర శివారులో భూతల స్వర్గం ఆవిష్కారమైంది.

సకల సౌకర్యాలతో కూడిన స్వర్గ తుల్యమైన అత్యాధునిక నివాస భవన సముదాయమది. 44 అంతస్తుల్లో నిర్మించిన ఆకాశ హర్మ్యం. ఒక్కో అంతస్తులో ఒకే ఒక్క విశాలమైన ఫ్లాట్.

16 వేల చదరపు అడుగుల్లో విశాలమైన అత్యాధునిక సదుపాయాలతో నిర్మితమైన ఆధునిక గృహం. ట్విన్ టవర్ ఐకానిక్ కాంప్లెక్స్‌ను శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి శనివారం నాడు దీప ప్రజ్వ లనతో ఆవిష్కరించారు. యూరోపియన్ దేశాల్లో మాత్రమే వినియోగించే అత్యాధునిక లిఫ్ట్ ఎలివేటర్‌ను కాంప్లెక్స్‌కు సమకూర్చారు. ప్రారంభోత్సవ సందర్భంగా ప్రాజెక్టు ఎమ్. డీ. రఘురామి రెడ్డి మాట్లాడుతూ విలాసం అంటే ఆడంబరం కాదని అలాంటి ఇంటి సముదాయాన్ని తాము నిర్మించా మని చెప్పారు. గచ్చిబౌలీ లోని నానక్ రామ్ గుడాలో నిర్మించిన ఈ నివాస సముదాయానికి స్వచ్ఛమైన గాలి, వెలుతురు పుష్కలంగా లభించే పర్యావరణ హితంతో కూడిన అరుదైన నిర్మాణ ఇంజనీరింగ్ సాంకేతకను వినియోగించినట్లు తెలిపారు. అత్యంత ఆధునిక షిండ్లర్ టెక్నాలజీని వినియోగించి నట్లు తెలిపారు. 50 వేల చదరపు అడుగుల వైశాల్యంలో స్టార్ హొటల్ ను తలపించే క్లబ్ హౌస్ ను నిర్మించామని తెలిపారు.

వ్యక్తిగత భద్రత, గోప్యతలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డీ. ఎస్. ఆర్. డెవలపర్స్ అండ్ బిల్డర్స్ నిర్మించిన ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రాజెక్టు ఫౌండర్ అభిషేక్ రెడ్డి, సినీ నిర్మాత శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.





## ఎల్.ఎన్.ఆర్ కాన్సెప్ట్ స్కూల్ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్.ఎన్.ఆర్ కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన సైన్సు ఫెయిర్ (విజ్ఞాన శాస్త్ర పరిశోధన ప్రదర్శన)లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ నమూనాలను ఆసక్తిగా పరిశీలించిన ఆయన, వాటిని రూపొందించడానికి వారికి వచ్చిన ప్రేరణ, ఆసక్తి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సైన్సు ఫెయిర్ అనేది విద్యార్థులు సంవత్సరమంతా చేసిన కృషిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ముఖ్యమైన వేదిక అని





అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంపొందించడంతో పాటు మరింత ప్రేరణను కలిగిస్తాయని తెలిపారు. అదేవిధంగా, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకునేలా చేసే మంచి ఫీడ్‌బ్యాక్ వేదికగా కూడా సైన్సు ఫెయిర్ ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం ద్వారా ఆ భావనలపై అవగాహన మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.



# రేవంత్.. దమ్ముంటే ఉప ఎన్నికలు పెట్టు!

- నువ్వు చెప్పిన 66 శాతం ఫలితాలు నిజమైతే ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు పెట్టించు
- ఢిల్లీలో విందులు , వినోదాలు సీఎం రమేష్ ఇంట్లో జరుగుతున్నాయి
- ఢిల్లీ తుగ్లక్ రోడ్‌లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ
- సీఎం రమేష్‌కు కాంట్రాక్ట్‌లు ఇస్తుందే రేవంత్ రెడ్డి
- రేవంత్‌జూబ్లీహిల్స్ కిట్టీ పార్టీ ఆంటీ మాదిరి వ్యవహరిస్తున్నారు
- బిజెపితో చీకటి స్నేహం చేసేది రేవంత్ రెడ్డి.
- రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు
- నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటా
- ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు
- కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం
- నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే.. 32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిట్ చాట్

**హైదరాబాద్:** తెలంగాణ భవన్‌లో శనివారం మీడియా ప్రతినిధులతో జరిగిన సుదీర్ఘ చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి పాలన, రాజకీయ విలువలపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సుమారు గంటకు పైగా సాగిన ఈ చర్చలో రాజకీయ ఫిరాయింపులు, బీసీ రిజర్వేషన్లు, కాంగ్రెస్-బీజేపీ అంతర్గత ఒప్పందాలు మరియు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడటం వంటి అంశాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

### సంస్కారవంతమైన రాజకీయం.. కుటుంబ సభ్యులను లాగడం సరికాదు

రాజకీయాల్లో సంస్కారం ముఖ్యం అని కేటీఆర్ స్పష్టం చేశారు. “రేవంత్ రెడ్డి ఇంట్లోని మహిళలు, పిల్లలు లేదా ఆయన మనమడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయను” అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పోరాటం కేవలం నేతల మధ్యే ఉండాలని, అస్సాం సీఎం రాహుల్ గాంధీ పుట్టుకను ప్రశ్నించినప్పుడు కూడా కేసీఆర్ గారు ఖండించారని, అది తమ సంస్కృతి అని గుర్తు చేశారు.

మొన్న మీడియా సమావేశంలో జరిగిన చర్చలో రేవంత్ రెడ్డి మనవడితో ఫుట్‌బాల్ ఆడిన అంశంపై స్పందించాలని జర్నలిస్టులు కోరినప్పుడు.. రేవంత్ రెడ్డి మనవడి గురించి, కుటుంబ సభ్యుల గురించి తాను మాట్లాడే సంస్కారాన్ని మా పార్టీ అధినేత కేసీఆర్‌నేర్పించారని కేటీఆర్ అన్నారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యులను లాగడం ఏనాడూ చేయలేదని కేటీఆర్ చెప్పారు. దీంతోపాటు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన మనవడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు బాగుండాలని ప్రార్థిస్తానని కేటీఆర్ తెలిపారు.

రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగి, ప్రత్యర్థుల చావును కోరుకునేంత నీచమైన మనస్తత్వం తనది కాదన్న కేటీఆర్.. రాజకీయంగా మాత్రం రేవంత్ రెడ్డిని వదిలిపెట్టేది లేదన్నారు. రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా తనకు సంబంధం లేదని, ఆయనతో ప్రజలు ‘ఫుట్‌బాల్’ ఆడుకోవడం ఖాయం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు బాగుండాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, వారిపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం కేసీఆర్ కుటుంబ పద్ధతి కాదని పేర్కొన్నారు.

### బీసీ రిజర్వేషన్ల విషయంలో పచ్చి మోసం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. అందుకే 23% ఉన్న రిజర్వేషన్లను పంచాయతీ ఎన్నికల్లో 17 శాతానికి తగ్గించిందని మండిపడ్డారు. పార్టీలపరంగా 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశంపై రేవంత్ రెడ్డికి సంబంధమే లేదని, ఆయన సొంత పార్టీతో పాటు ఇతర పార్టీలకు అధ్యక్షుడు కాదని కేటీఆర్ అన్నారు. అసలు బిసిలను మోసం చేసినందుకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ బిసిలకు క్షమాపణ చెప్పాలి.



బీసీలకు సీట్లు ఇచ్చే అంశంలో కాంగ్రెస్ నుంచి పాఠాలు నేర్చు కోవాల్సిన పరిస్థితి తమ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ 42 శాతానికి మించి, అన్ని సందర్భాల్లో బీసీలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ మాది అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 12 జనరల్ సీట్లలో 6 సీట్లు (50%) బీసీలకు ఇస్తే, కాంగ్రెస్ ఎన్ని ఇచ్చిందని ప్రశ్నించారు. అసెంబ్లీలో తాము 34 సీట్లు బీసీలకు ఇస్తే, కాంగ్రెస్ కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చిందని లెక్కలు చెప్పారు.

42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తెచ్చి, బీసీ డిక్లరేషన్‌లోని అన్ని అంశాలపై రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నారన్నారు. నిజంగానే బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని ప్రశ్నించారు. దీంతోపాటు బీసీ రిజర్వేషన్ డిక్లరేషన్‌లో పేర్కొన్నట్లు ముదిరాజ్‌లను బీసీ-డి లోకి చేరుస్తామని, 20 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ ఇస్తామని ఇచ్చిన ఒక్క మాటైనా రేవంత్ నిలబెట్టుకున్నారా అని నిలదీశారు. విద్యా, ఉపాధి, కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టంతో సంబంధం లేదని, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తోనే ఇవ్వవచ్చని, కానీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదని ధ్వజమెత్తారు. వైన్ షాపుల్లో గౌడ్లకు, మార్కెట్ కమిటీల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.

### కాంగ్రెస్ - బీజేపీల మధ్య ‘చీకటి స్నేహం’

కాంగ్రెస్ మరియు బీజేపీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దూబే గృహప్రవేశానికి రేవంత్ రెడ్డి ఎందుకు వెళ్లారో బీజేపీ నాయకుడు రామచంద్రరావు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్‌లో రేవంత్ రెడ్డి నివాసాన్ని రీమోడల్ చేయించింది ఒక బీజేపీ ఎంపీయేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రమేష్ వంటి వారికి రేవంత్ రెడ్డి కాంట్రాక్టులు ఇస్తుంటే, బీజేపీ ఆయనకు అండగా నిలుస్తోందని ఆరోపించారు.

తెలంగాణ కాంగ్రెస్ ఏటీఎంగా మారిందని, ఇక్కడ ‘ఆర్ఆర్ ట్యాక్స్’ నడుస్తోందని సాక్షాత్తు ప్రధాని, హోంమంత్రి అన్నా కూడా బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అఖిలేష్ యాదవ్ తమకు మొదటి నుంచి మిత్రుడని, ఆయనతో కలిస్తే బీజేపీ నేతలకు ఎందుకు బాధ అని ప్రశ్నించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడుల తర్వాత కూడా కేసు నమోదు చేయని ఏకైక సందర్భం తెలంగాణ మంత్రి పొంగులేటి అంశంలోనే ఉన్నదని, ఈ అంశం మీద బీజేపీ నాయకులు మాట్లాడాలన్నారు. మరోవైపు కిషన్ రెడ్డి వల్ల ఎవరికీ లాభం లేదని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా అదనంగా తేలేని కిషన్ రెడ్డితో మాకేం లాభం ఉంటుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అంటూ రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై స్పందిస్తూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య అద్భుతమైన మైత్రి బంధం ఉన్నదని, అది రేవంత్ రెడ్డికి, బీజేపీ నేతలకు కూడా తెలుసు అన్నారు. అందుకే ప్రధానమంత్రి కూడా బీజేపీ నేతలకు తలంటి పోసినట్లు వార్తలు వచ్చాయన్న అంశాన్ని ప్రస్తావించారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలపై రాజీనామా సవాల్

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “అభివృద్ధి కోసం పార్టీ మారామని ఎమ్మెల్యేలు మైకుల్లో బహిరంగంగా చెబుతున్నారు. కాంగ్రెస్ ఆఫీసులో కూర్చుని మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ” అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి వారు స్పీకర్ ముందు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, బయట మాత్రం రాహుల్ గాంధీ కండువా కప్పుకున్నామని చెబుతున్నారని మండిపడ్డారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి గబ్బిలాల్లా తయారైందని, పదవుల కోసం ఇంత దిగజారడం దురదృష్టకరమని అన్నారు.

### పాలనా వైఫల్యం - పారిశ్రామికాభివృద్ధికి విఘాతం

రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని, పారిశ్రామికవేత్తలు భయపడి ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. విరూపాక్షఫార్మా వంటి కంపెనీలు కర్నూలుకు వెళ్ళిపోవడమే దీనికి నిదర్శనమన్నారు. లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా డ్రామాలు ఆడుతున్నారని, గ్రీన్ ట్రిబ్యునల్ మొట్టికాయలు వేసినా వీళ్లకు బుద్ధి రాలేదని విమర్శించారు. ఫార్మాసిటీ రద్దు, ఫార్మా విలేజీల ఏర్పాటు అంటూ అడ్డమైన విధానాల వలనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.

### ఉపాధి హామీ పథకం సవరణపై మండిపడిన కెటిఆర్

ఉపాధి హామీకి చేసిన సవరణల వలన గ్రామీణ పేదలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ అంశంపైనప్రియాంక గాంధీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ పేర్ల మార్పు వల్ల దేశవ్యాప్తంగా అదనపు భారం పడుతుందని చెప్పాలి. తన సొంత ప్రభుత్వం ఇక్కడ అడ్డగోలుగా పథకాల పేర్లను, ప్రాంతాల పేర్లను మార్చినప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. అసలు పేర్ల మార్పు విషయంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ దొందు దొబ్బే అన్నారు. ఎందుకంటే రెండు పార్టీలు కూడా ప్రజల జీవితాలను మార్చే అంశం పైన దృష్టి పెట్టకుండా కేవలం పేర్ల మార్పుపై దృష్టి పెట్టారన్నారు. ఉపాధి హామీ చట్టానికి పేరు మార్చడిపై గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలోనూ అదే ధోరణి కొనసాగిస్తున్న దన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్ గాంధీ పేరు పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని, పేర్ల మార్చిడి మాత్రమే కాకుండా తెలంగాణ తల్లిని కూడా మార్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు చేస్తున్న విమర్శలపైన ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.

మరోవైపు భారతీయ జనతా పార్టీ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తీసివేయడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అసలు గాంధీ మహాత్ముని పేరును తీసివేయాలనే ఆలోచన బీజేపీకి ఎలా వచ్చిందన్నారు. బీజేపీ పేరు మార్పు మాత్రమే కాకుండా, ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేలా అనేక నిబంధనలు ఉంచిందని, ఈ అంశాన్ని తమ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

### కేసీఆర్ దిశానిర్దేశం - పార్టీ భవిష్యత్తు కార్యాచరణ

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ‘హనీమూన్ పీరియడ్’ ముగిసిందని, ఇకపై కేసీఆర్ గారు నేరుగా ప్రజల్లోకి వస్తారని కేటీఆర్ ప్రకటించారు. రేపు జరిగే రాష్ట్ర స్థాయి సమావేశంలో కేసీఆర్ గారు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.భవిష్యత్తు కార్యాచరణపైన రేపటి సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత భారీ ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామన్నారు.

### మున్సిపల్ ఎన్నికలు..హైదరాబాద్ అభివృద్ధి

గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదని, గ్రేటర్ ను మూడు కార్పొరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచన అని కేటీఆర్ విమర్శించారు. చిన్న మున్సిపాలిటీలను పెద్ద మున్సిపాలిటీలు లేదా కార్పొరేషన్లలో కలిపే అంశంపై స్థానిక ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదన్నారు. మరోవైపు వార్డుల విభజన కూడా అశాస్త్రీయంగా, అడ్డగోలుగా జరిగిందన్నారు. కేవలం ఒక గదిలో కూర్చుని విభజన చేసినట్లు కనిపిస్తోందని, ఎందుకంటే ఒక్కొక్క వార్డులో అత్యంత తక్కువ జనాభా ఉంటే, మరొక వార్డులో భారీగా ఓటర్లు ఉన్నారన్నారు.

రేవంత్ రెడ్డి హైదరాబాద్ జీహెచ్ఎంసీని విస్తరించి 300 వార్డులుగా చేసినప్పటికీ.. అసలు ఎన్ని కార్పొరేషన్లు చేస్తారు? ఈ మొత్తం పునర్వ్యవస్థీకరణ పైన ప్రభుత్వ ఆలోచన ఏంటి? అనే విషయాన్ని ప్రజలకు గానీ, పార్టీలకు గానీ, అసెంబ్లీలో గానీ ఎక్కడా చెప్పలేదన్నారు. అయితే హైదరాబాద్ నగరాన్ని మూడు ముక్కలుగా చేస్తానని తన మిత్రులతో రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నట్లు వస్తున్న వార్తలను కేటీఆర్ ప్రస్తావించారు. హైదరాబాద్ నగర విభజన అంశం ప్రజలకు, పార్టీలకు, ప్రభుత్వ అధికారుల కన్నా ముందే రేవంత్ రెడ్డి మిత్రులకు తెలుస్తోందన్నారు. స్వయంగా హైదరాబాద్ మేయర్‌కు కూడా ఈ అంశంపై సమాచారం లేదని మొన్న జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే వార్డుల విభజన వంటి అంశాల్లో పార్టీ వైఖరిని బీఆర్ఎస్ నేతలు కౌన్సిల్‌లో స్పష్టంగా తెలియజేశారని కేటీఆర్ చెప్పారు. చిన్న మున్సిపాలిటీలను పెద్దవాటిలో కలిపితే అనేక సమస్యలు వస్తాయని తమ నాయకులు జీహెచ్ఎంసీ మీటింగ్‌లో ముందే హెచ్చరించారని తెలిపారు. అనేక సంవత్సరాలు ఉద్యమం చేసి హైదరాబాద్ రాజధానిగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ప్రజల పోరాట స్ఫూర్తిని చూసిన తర్వాత.. కాంగ్రెస్, బీజేపీలు హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేసే సాహసం చేయకపోవచ్చు అన్నారు. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేస్తారనే ప్రయోగాలు కేంద్రం చేయకపోవచ్చని, ఇది ఉద్యమం చేసి సాధించుకున్న రాష్ట్రమని గుర్తు చేశారు. చివరగా, 2028లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, రేవంత్ రెడ్డి పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే సూచిక అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు సమయం కోసం వేచి చూస్తున్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసిన తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు పోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాహసించడం లేదని కేటీఆర్ అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**